# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 91 శుక్రవారం, జనవరి 24-2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


## రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించాలి

**ధర్మ సమాజ్ పార్టీ భారత రాజ్యాంగ చైతన్య ఉద్యమం ధర్మ సమాజ్ పార్టీ బీసీ,ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి లక్ష ఉత్తరాల పోస్ట్**



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: నేరేడుచర్ల మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అవిరెండ్ల నాగేంద్ర బాబు మహారాజ్ మాట్లాడుతూభారతదేశ సమస్తాన్ని అధిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందరికీ తెలిసిన విషయమేఅందుకని భారత గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ అమలైన దినోత్సవం రిపబ్లిక్ డే రోజు జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, దాని రూపశిల్పి డా. అంబేద్కర్ చిత్రపటాన్నిఅక్కడ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థనా స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని డిమాండ్ లేఖను రాస్తున్నామన్నారు త్వరగా అమలు నిర్ణయాన్ని జీ ఓ ద్వారా తీసుకుంటారనీ ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి సభ్యులుఅవిరెండ్ల నాగేంద్రబాబు యడవెల్లి అరుణ్, ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి యల్లయ్య , మంద కాంతయ్య , ఊట్కూరి సైదులు చిలకరాజు నాగరాజు పోతుగంటి మధు, నరేష్ అంబేద్కర్ సంఘం ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత వారోత్సవాలు




మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: –భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలము ఆర్టీవోట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఆర్టీవో వెంకట రమణ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నగరంలోని బ్లూమింగ్ మైండ్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి ఆర్టీసీ నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు.ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు.ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు.



## వైశ్య హాస్టల్ కొత్త చైర్మన్ నిజంకాదు



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:ఖమ్మం వైశ్య హాస్టల్ గురించి ఆర్యవైశ్య సమన్వయ సమావేశంలో నిర్ణయించిన విధంగా ఆర్యవైశ్య హాస్టల్ చైర్మన్ పెద్దలు శ్రీ చెరుకూరి కృష్ణమూర్తిని వారి చాంబర్లో కలసి సమావేశంలో అనుకున్న విధంగా ఆర్యవైశ్య హాస్టల్ కు నూతన సభ్యత్వాలను 200 మందిని తీసుకోవడానికి రెడీగాఉన్నారనిస్వీకరించాలనికోరగా వారు దానికి సానుకూలంగా స్పందించి తప్పకుండా ఈసీ మీటింగ్ జనరల్ బాడీ మీటింగ్ లో చర్చించి నూతన సభ్యత్వాలను తీసుకొని అవి వచ్చిన తర్వాత జనరల్ బాడీ మీటింగ్ ను పెట్టి ఆ తర్వాతనే కొత్త అధ్యక్షుడి ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు . అలాగే గత వారం రోజుల నుంచి వాట్సాప్ లో వస్తున్న వైశ్య హాస్టల్ కొత్త చైర్మన్ విషయాన్ని అడగగా అది నిజం కాదని కొంతమంది అలా తెలిసి తెలియక పెడుతున్నారని వైశ్య హాస్టల్ కు చైర్మన్ గా ఎవరిని చేయలేదని కొప్పు నరేష్ కి వైశ్య హాస్టల్ లో ప్రాథమిక సభ్యత్వం కూడా లేదని అటువంటప్పుడు వారిని చైర్మన్ చేశానని అనడం కరెక్ట్ కాదని అన్నారు . ఈ సందర్భంగా సమన్వయ కమిటీ సభ్యులందరూ నూతన సభ్యత్వమును అందరికీ అందుబాటులో ఉంచే విధంగా చూడాలని చాలామంది ఉత్సాహం గల ఆర్యవైశ్యులను ఇందులో భాగస్వామ్యం చేయాలని అన్నారు . దానికి వారు సానుకూలంగా స్పందించారు తప్పకుండా అతి త్వరలో సమావేశాలను పూర్తిచేసి మీ అందరికీ తెలియజేస్తామని చెప్పారు . ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వర్లు రావు , పులిపాటి ప్రసాద్ , గొల్ల రాధాకృష్ణ , పసుమర్తి రామ్మోహన్రావు , గుమ్మడివెల్లి శ్రీనివాస్ రావు , కొంకిమల్ల మృత్యుంజయ గుప్త , ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు .

## కాకతీయ డిగ్రీ కళాశాలలో యువతకు అవగాహన

**-రోడ్డు ప్రమాదాలలోయువతే ఎక్కువ,రహదారి నియమాలు ప్రజలకు చేరవేయాలి**

**సత్తుపల్లి ఎం వి ఐ, జే ఏ ఎన్ శ్రీనివాసరావు**




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: రోడ్డు భద్రత పట్ల సంపూర్ణ అవగాహన లేక రోడ్డు ప్రమాదాల్లో యువత ఎక్కువగా నష్టపోతుందని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే ఎన్ శ్రీనివాస రావు అన్నారు రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా గురువారం స్థానిక కాకతీయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారుఎం వి ఐ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూయువత రోడ్డు భద్రతానియమాలుపాటించడంతో పాటు వాటిని ప్రజలకు చేరవేయటం ద్వారా ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేయాలని యువతకు విజ్ఞప్తి చేశారు.రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను , పరిష్కార మార్గాలను వివరించారువాహనం నడిపేటప్పుడు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారిఆజాగ్రత్తను కూడాఅంచనావేయాలనిసూచించారుమద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై కుటుంబాలకు దూరం కావద్దని సూచించారు.రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం, సెల్ఫోన్లో మాట్లాడుతూ, పరధ్యాసలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సిగ్నల్స్, డ్రైవింగ్ పట్ల అవగాహన లేకపోవడం,పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపటం , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, తగినంత విశ్రాంతి తీసుకోకుండా వాహనాలు నడపటం, హెల్మెట్ లేకుండా నడపడం, అతివేగం, అజాగ్రత్త తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు.విద్యార్థులచే రోడ్డు భద్రతావిషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని,మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని డిగ్రీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , కాకతీయ డిగ్రీ కళాశాల యాజమాన్యం కూసంపూడి మధు, అధ్యాపకులు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## బీసీలకు మంత్రి శాఖ ఏర్పాటు చేయాలి



హయత్ నగర్//మనప్రజా ప్రతినిధి:గురువారంనాడు వారు హయత్ నగర్ లోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో దేశవ్యాప్తంగా జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని తద్వారా ఏ ఏ కులాలకు సంబంధించిన స్పష్టమైన సంఖ్య ప్రభుత్వం దగ్గరకు వచ్చిందని తద్వారా ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ తో పాటు బడ్జెట్లోని నిధులను అలాగే విద్య,వైద్య,, ఉద్యోగాలలో రిజర్వేషన్ తో పాటు ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా అంతే నిష్పత్తి ప్రకారం న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశ జనాభాలో ఉన్న బీసీలకు కేంద్రంలో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని దశాబ్దాల తరబడి విజ్ఞప్తి చేస్తున్నా పాలకుల చెవికి ఎక్కడం లేదని, బీసీ వ్యక్తి ప్రధాని గా ఉన్నాడని బిజెపి వారు చెప్పుకుంటున్నారని కానీ నరేంద్ర మోడీ బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, తను ప్రధానమంత్రిగా ఎన్నికయ్యనాటికి అతను ఓసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని ప్రధానమంత్రి అయిన తర్వాత తనకున్న రాజకీయ పలుకుబడితో తనసామాజిక వర్గాన్ని బీసీలకు మార్చాడని అందువల్లనే ఆయన బీసీల వ్యతిరేకి అని ఆయన అన్నారు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి ఇట్టి సమావేశంలో ప్రస్తావించి వాటి సమస్య పరిష్కారం కొరకు చేపట్టబోయే పోరాట కార్యక్రమాలను రూపొందించడం కొరకు ఇట్టి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఆఫీసు బేరర్లు తెలంగాణలోని 33 జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు ఆయా జిల్లాల కన్వీనర్లు 31వ తేదీ ఉదయం 10:30 గంటలకు వరంగల్ లోని శివనగర్ లో ఉన్న సిపిఐ కార్యాలయం తమ్మెర భవన్ కు హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు

## కామర్స్ విద్యార్థులకు
# నైపుణ్య శిక్షణ



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేట వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కామర్స్ ప్రో అకాడమీ నుండి విచ్చేసిన లక్ష్మీకాంత్, శివ ప్రసాద్, మల్లీశ్వర శర్మ ,శాస్త్రి కనక రెడ్డి విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యానికి సంబంధించిన అవగాహన కల్పించారు ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం పట్ల కళాశాల ప్రిన్సిపల్ జీవన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పోటి ప్రపంచంలో శరవేగంగా నవ కల్పనలు ఏర్పడుతున్నందున విద్యార్థినులు వాటి పట్ల అవగాహన పెంచుకొని ముందుకెళ్లాలని అందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ స్రవంతి డాక్టర్ శ్వేత డాక్టర్ సువర్ణాదేవి కిషోర్ డాక్టర్ స్వప్న వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి హరిప్రసాద్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## లంకపల్లి గ్రామసభ
# బైకాట్

పెనుబల్లి//మనప్రజాప్రతినిధి:-ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామసభను బైకాట్ చేసిన 1200 మంది గ్రామస్థులు ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో బుధవారం జరిగిన గ్రామ సభ లో ఘర్షణ వాతావరణం ఏర్పడింది.గ్రామ సభలో గ్రామస్థులు దరఖాస్తులు చేస్తున్న సమయంలో రేషన్ కార్డు ,ఇందిరమ్మ ఇళ్ళు ఎంపిక చేసిన లిస్ట్ ఆల్రెడీ మా దగ్గర ఉందని ఆ లీస్ట్ లో ఉన్నవారికే రేషన్ కార్డు ,ఇందిరమ్మ ఇల్లులు వర్తిస్తాయని గ్రామ సభ అధికారి గ్రామ సెక్రటరీ పేర్లు లిస్ట్ చదువుతున్న సమయంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, సత్తుపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓటమి కోసం, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం పనిచేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గూటికి చేరి




మంత్రి పొంగులేటి కి ముఖ్య అనుచరుడు రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు కుటుంబంలోని తొమ్మిదిమంది సభ్యుల పేర్లు చదవడంతో గ్రామ ప్రజలు ఘర్షణకి దిగినారు. బిఆరెస్ పార్టీ లో ఉండి మా రైతులను మోసం చేసి దొంగ చాటుగా మా పేర్లతో డబ్బు మూటలు కట్టుకొని రూపాయి ఆస్తి లేని మువ్వా విజయ్ బాబు కోట్లు సంపాదించుకొని మమ్మల్ని రోడ్లు పలుచేసిన వ్యక్తి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లోకి తీసుకోని పొంగులేటి కి ముఖ్య అనుచరుడు అయి మళ్ళీ కుటుంబంలో తొమ్మిది మంది పేర్లు పెట్టి అవికూడా మాకు రాకుండా చేసి మా కొంపలు అరవడానికి వచ్చారా అని ప్రజలు అగ్రహం వ్యక్తం వేసినారు. గతంలో బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు సత్తుపల్లి నియోజకవర్గం ప్రజల సొమ్ము ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల సొమ్ము దొంగచాటుగా దొంగిలించిన మువ్వా విజయబాబు ఆగడాలపై మంత్రి పొంగులేటి దృష్టి పెట్టి మువ్వా ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే విలువైన కాంగ్రెస్ పార్టీ పరువు పోతుందని ఇకనైనా మువ్వా విజయబాబు ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని బిఆర్ఎస్ పార్టీ లో డీసీసీబీ ఛైర్మెన్ గా కుంభకోణాలు చేసి మూడు బెయిల్ ల మీద ఉండి 51 ఎంక్వయిరీ లో అతని నిజ స్వరూపమే బయపడింది .అట్లాంటి మువ్వా విజయబాబు ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ లోకి తీసుకొచ్చి చైర్మన్ పదవి ఇప్పించడం దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## రిలే నిరాహారదీక్షలు 4వరోజు
# సిద్దిపేటలో

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 4రోజు రిలే నిరాహార దీక్షలు ఎస్సీ ఆఫీసు విద్యుత్ భవన్ ముందు దీక్షలను టీజీ యూఈఈయూ దీక్షలో పాల్గొన్న వారు నరేష్, పెరిక సందీపు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందిస్తాం

మనప్రజాప్రతి నిధి//అక్బర్ పేట భూంపల్లి:-దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో గురువారం రోజున గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలను ప్రజలకు ప్రజా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గ్రామ సభలో అర్హులకు పేరు లేకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రజా ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్





నరేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేష్, ఏ ఈ ఓ అనూష, టీ ఎన్ తిరుపతి రెడ్డి, హెడ్ మాస్టర్ రాజేశ్వర ప్రసాద్, అంగన్వాడి టీచర్ పాతూరి వెంకటలక్ష్మి, ఆశ వర్కర్ కవిత, గ్రామ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి ముదిరాజ్, మాజీ ఎంపిటిసిలు పాతూరి శ్రీనివాస్ గౌడ్, యాదగౌడ్, ఇద్దరమ్మా కమిటీ సభ్యులు బాలరాజ్ గౌడ్, యాదగిరి, పరశురాములు, గోపరి రమేష్, ఎల్లం యాదవ్, వెలుపుల నాగరాజు, కనకరాజు, బాల మల్లు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ పోరాటం
# యువతకు ఆదర్శం



**-సుభాష్ చంద్రబోస్ పోరాటం నేటి యువతకు ఆదర్శం**
**- సాదుల పవన్ కుమార్ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నంగునూర్ మండల కేంద్రంలో ఘనంగా**

మనప్రజాప్రతినిధి//నంగునూర్:భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నంగునూర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, నంగునూర్ మాజీ మండల అధ్యక్షులు ఎండీ ఇమ్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన యోధుడనీ, బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు.అనంతరం సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటం అనన్య సామాన్యమని కీర్తించారు. దేశం కన్నా ఏదీ మిన్న కాదని, నేతాజీ స్ఫూర్తి ఎప్పటికీ అనుసరణీయమేనని అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, నవీన్, నాగుల గోపి, శ్రీధర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దెడ గ్రామంలో శివాలయం జాతర ఉత్సవాలు

**-నేటి నుంచి దుద్దెడ శివాలయం జాతర**
**-మూడు రోజులపాటు విశేష పూజలు**
**-నేటి సాయంత్రం బండ్ల పండుగతో ఉత్సవాల ప్రారంభం**





మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:మహాశివుడు స్వయంభువుగా లింగ రూపంలో వెలిసిన క్షేత్రాల్లో విశిష్టమైనది కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఉన్న శంభు దేవాలయం. ఈ ఆలయంలో శివుడు శ్రీ.శ 10వ శతాబ్దం పూర్వమే స్వయంభువుగా వెలిశాడని స్థానికులు చెబుతారు. ఇక్కడ కొలువైన శంభు దేవుడిని పూజిస్తే ఎంతటి మొండి జబ్బులైన తగ్గుతాయని భక్తుల విశ్వాసం. ప్రతి సంవత్సరం పుష్య బహుళ దశమి నుంచి ద్వాదాశి వరకు జాతర జరుగుతాయని నేడు పుష్య బహుళ దశమి శుక్రవారం విశ్వేశ్వర పూజ, పుణ్యహవాచనం ఆకురార్పణ,మూలవిరాట్ అభిషేకం, సాయంత్రం శకటోత్సవం బండ్ల పండుగ తో జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఎడ్ల బండ్లను వాహనాలను ప్రత్యేకంగా అలంకరించి మేలతాళలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయడం ఇక్కడి ఆనవాయితీ.2వ రోజు శనివారం మహాన్యసపూర్వక శత రుద్రాభిషేకం, శంభు దేవుడికి అన్నాభిషేకం, లక్ష్మీ గణపతి హెూమం, రాత్రి దిష్టి కుంబాల కార్యక్రమం నిర్వహిస్తారు,3వ రోజు ఆదివారం ఉదయం శివపార్వతుల కళ్యాణం అన్నదానం, రాత్రి రథోత్సవం నిర్వహిస్తారు, స్వయంభు శంభు దేవాలయం వారోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కృప కటాక్షాలు పొందగలరని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# అసలైన పేదవారికి
## అందక పోవడం బాధకరం

**-నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేనా-జిల్లా ఎస్సి ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య**



మనప్రజాప్రతినిధి//ఆందోల్:వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలలో పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ఊరికి సంబంధించిన పేర్లను గ్రామాల్లో గ్రామసభల్లో వారి పేర్లు రావడం గ్రామాల్లో ఉన్న అసలైన పేదవారికి ప్రభుత్వం సహాయం అందక పోవడం చాలా బాధకరం అన్నారు ప్రజా పాలన దరఖాస్తులు ఎక్కడ పోయినాయి కులగణన సర్వే ఎటుపాయే ఇప్పుడు ప్రజాపాలన గ్రామసభ అని డ్రామాలు చేయటం ఏమిటని ఆయన అన్నారు ప్రజలను గోల్మాల్ చేయడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు పథకాలు అందించడంలో విఫలమైందని అని ఆయన అన్నారు . గ్రామ సభలో చదివిన జాబితాలోని ఇందిరమ్మ ఇండ్లురైతు కూలీలకు ఇచ్చే రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు అందరికీ వస్తాయా లేక గ్రామసభలు సంతోషనికె పరిమితం అవుతుయా గ్రామ సభలలో తీసుకుని దరఖాస్తులు చెత్తబుట్టలకెనా వారికి ఇచ్చేది ఉందా?? తేట తెల్లం చేయాలని స్థానిక నాయకులు కాశపాగ ఇమ్మయ్య డిమాండ్ చేశారుమాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ పల్లె సంజీవయ్య గారు మాట్లాడుతు ఉమ్మడి పుల్కల్ మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న గ్రామసభలకు హాజరైన ప్రజలను చూస్తే బాదేసిందని ఆయన అన్నారు ఎన్నో రోజులుగా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కొత్త పింఛన్ కు రైతుబంధు భూమిలేని పేదలకు ఇస్తామని చెప్పినా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 బృతి కోసం దరఖాస్తులు తీసుకొని ఎదురు చూపులు చూస్తున్న ప్రజలకు నిరాశ మిగిలింది మళ్లీ దరఖాస్తులు పెట్టుకోవడానికి ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అయన అన్నారు .ఎర్రోళ్ల పోచయ్య గారు మాట్లాడుతు భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 15000 ఇస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి గారు దాన్ని ఇప్పుడు 12000 ఇస్తానని చెప్పి కేవలం ఈజీఎస్ లేబర్ కార్డు ఉన్నవారికే పరిమితం చేయడంలో భూమిలేని జాబ్ కార్డు లేని చాలామంది ప్రజలు అయోమయం లో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదాకా ఒక మాట ప్రభుత్వం వచ్చాక మరో మాట అన్నట్టుగా ఉంది అన్నారు .పేదలకు న్యాయం చేద్దామని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని ఇంటింటికి ఇద్దరమ్మాయిలు వచ్చి ఫోటోలు తీసి పేరు గ్రామసభల్లో చదివిన తర్వాత జాబితాలో వారి పేరు లేని వారు ఎక్కువ సంఖ్యలో ఉండడం చాలా బాధాకరం పేదలకు న్యాయం చేద్దామని ఆలోచన ప్రభుత్వానికి లేదని ఇంటింటికి ఇద్దరు అమ్మాయిలు వచ్చి ఫోటోలు తీసి గ్రామసభల్లో చదివిన జాబితాలో వారి పేరు లేదని తెలిసి ప్రభుత్వ అధికారులపై ఆసాహనం వ్యక్తం చేస్తున్నారని ఇప్పటికైనా అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కొత్త పైన్షన్ లు భూమి లేని వారికీ భూములు ఇచ్చి నిరుపేదలకు అండగా ఉండాలని ప్రభుత్వం ఆసరా అందించాలని ఆయన అన్నారు ఇ కార్యక్రమం లో కౌన్సిలర్ సంతోష్. డాకూరు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ రివ్యూ కమిటీ మీటింగ్



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: ఈకార్యక్రమానికి చైర్మన్ గాసునీల్ దత్ ఐపీఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మం కన్వీనర్ గా ఏ శ్రీధర్, పర్యవేక్షణ అధికారి, జిల్లా కారగారం ఖమ్మం, మెంబర్ గా శ్రీ సుశీల్ కుమార్ సింగ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ( ఏ ఆర్ సిటీ ఆర్మీడు.రిసీవ్ ), , ఖమ్మం జిల్లా సబ్ జైళ్ళ అధికారి జి వెంకటేశ్వర్లు విచ్చేసి కారాగారం నందలి అన్ని బ్లాకులు పరిశీలించి ఖైదీలతో మాట్లాడారు నిరక్షరాసులైన ఖైదీలకు వారి సంతకం అక్షరమాల నేర్పించడం చూసి ప్రశంసించారు. కారగారం భద్రతకు సంబంధించి అన్ని విషయాలు పరిశీలించారు. కారాగారం నందలి పచ్చదనం పరిశుభ్రత బాగా ఉందని ఇలాగే కొనసాగించాలని తెలియజేసారు



# ప్రభుత్వ భవనాల కోసం స్థలం పరిశీలన



మనప్రజాప్రతినిధి//ఆందోల్:అల్లాదుర్గంమండల కేంద్రమైన అల్లదుర్గంలో మండలంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించి సంబంధిత రెవెన్యూ యంత్రాంగంతో కలిసి ప్రభుత్వ భవనాల నిర్మాణం కొరకు స్థలాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఏవైతే అనుకూలంగా ఉంటాయో వాటిని గుర్తించి నివేదికలు తయారుచేసి దానికి అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు. మండల కేంద్రంలో ఎస్ టి ఓ ఆఫీస్ , ఫైర్ స్టేషన్ , ఐసిడిఎస్ , ఎంపీడీవో కార్యాలయం, గురుకులం, ఐ.టి.ఐ ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, ఎంపీడీవోచంద్రశేఖర్,సర్వేయర్ రాజు, మండల వ్యవసాయ అధికారి రాజేష్, సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో జాయింట్ కలెక్టర్

మనప్రజాప్రతినిధి//కొండపాక జప్తి నాచారం గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠతంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, లబ్ధిదారుల ఎంపిక ఆర్యుల జాబితా గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామసభ



జరిగిందని, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి సమక్షంలో గ్రామ సభలో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లిస్టులో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళనల చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, విడుదల వారీగా వస్తాయని నిరంతరం ప్రక్రియంగా కొనసాగుతాయని అన్నారు, నాలుగు పథకాలను అమలు చేసే క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల వారిగా గ్రామసభలు పెట్టి ఈ పథకాలను గురించి లబ్ధిదారులకు వివరించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో కొండపాక మండల వివిధ శాఖల అధికారులు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కిషన్, వజ్రవ్వ, సవిత, రమేష్, కొమురయ్య, రాజయ్య, మల్లయ్య, వీరబ్రహ్మం, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం




మనప్రజాప్రతినిధి// అడవిదేవులపల్లి: –సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ రేషన్ కార్డు ప్రక్రియ ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తుంది సంక్షేమ పథకాల ఎంపికలో పారదర్శకంగా అర్హులు ను గుర్తిస్తాం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడానికే గ్రామ సభలు యొక్క ముఖ్య ఉద్దేశం సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశంమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ) గురువారం అడవిదేవులపల్లి మండల రైతు వేదికలో గ్రామ సభలో పాల్గొన్నారు. అనంతరం వారుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల మేరకు రైతు భరోసా , నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఈనెల 26 నుండి అమల్లోకి తేవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో గతంలో జరిగిన సర్వే ఆధారంగా రూపొందించిన ప్రాథమిక జాబితా పరిశీలన కోసం మరియు అర్హులను గుర్తించడం కోసం ఈనెల 21 తారీకు నుండి 24వ తేదీ వరకు మండల వ్యాప్తంగా గ్రామ సభలో నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.రేషన్ కార్డు ప్రక్రియ ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తుంది ఏలాంటి అపోహలు నమ్మొద్ద ని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలు అయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం డి సి సి అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వ పథకాల విషయంలో చేసిన తప్పులు ఈ ప్రజా ప్రభుత్వంలో జరగమని అన్నారు. విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేస్తామన్నారు. అనంతరం మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమి లను వ్యవసాయం చేస్తున్న రైతులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రైతులు పాస్ బుక్ కోసం ఇబ్బందులు పడ్డారు .కొంతమందికి పాస్ బుక్కులు రాలేదని రాని వారి ప్రతి ఒక్కరికి పట్టా పాస్ బుక్ మంజూరు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నీ కోరారు. అదేవిధంగా కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి నాగేశ్వరరావు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలను పరిష్కరించాలి




నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి:జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ మెడికల్ మాఫియా దందాను అరికట్టాలని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుగురువారం నాడు నేరేడుచర్ల లో నిర్వహించిన ఏ ఐ వై ఎఫ్ పట్టణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నదని వాపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ ఆగడాలను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందారని ధ్వజమెత్తారు. ఇదే అదునుగా ప్రైవేట్ ఆసుపత్రులు తమ వికృత వ్యాపార మెడికల్ దందాకు తెరలేపిందని, ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో కిడ్నీ అక్రమ మార్పిడిలు, చర్మ సంబంధిత సర్జరీలు, బ్లడ్ అక్రమ దందాలు, నకిలీ డాక్టర్ల సేవలు, ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్ల విచ్చలవిడి దోపిడీలు తారాస్థాయికి చేరాయని వారు ఆరోపించారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కాసుల కక్కుర్తికి అలవాటు పడి మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని ధ్వజమెత్తారు.అందుకే ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఎద్దేవా చేశారు.రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ అలకనంద మల్టీ స్పెషలిటీ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు అక్రమంగా నిర్వహిస్తున్నారని, గోప్యంగా ఒక వ్యక్తి సమాచారంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి సీజ్ అనే పేరిట తాత్కాలిక చర్యలు తీసుకున్నారన్నారు. సదరు ఆసుపత్రి కేవలం 9 పడకలకు మాత్రమే అనుమతి పొంది, 32 పడకల ఆస్పత్రిగా చెలామణీ అవుతూ అక్రమంగా నడుస్తున్నా,అనుమతులు లేకున్నా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కాబట్టి, జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు ప్రత్యక్ష ఊడిగం చేస్తున్నారనే ఆరోపణలు వాస్తవమని ప్రజలు గమనించాలని వారు అన్నారుఅదే విధంగా డయాగ్నొస్టిక్ సెంటర్లు, ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాల మధ్య లోపాయికారి ఒప్పందం చేసుకొని కమిషన్లకు కక్కుర్తి పడి సామాన్య ప్రజల ప్రాణాలతోచెలగాటమాడుతున్నారని ఆరోపించారుఅదే విధంగా అన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలను మరింతగా వేగవంతం చేయాలని, అన్ని రకాల డయాగ్నోస్టిక్ సేవలను పేషెంట్ లకు అందుబాటులో ఉంచుతూ, త్వరితగతిన పరీక్షల రిపోర్టులు ఇవ్వాలని, ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అన్ని ఆసుపత్రులలో అన్ని రకాల మందుల కొరత లేకుండా అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరిక భరత్, ధూపాటి అనిల్, గూడ వినయ్, జయంత్, రాహుల్, వివేక్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామసభలో ఉత్సాహంగా ప్రజలు



మనప్రజాప్రతినిధి//చేగుంట:మెదక్ జిల్లా చేగుంట మండలం ఉన్న చేగుంట, మక్కరాజ్ పేట్, చందాయి పేట్, పెద్ద శివనోర్, అన్నంత సాగర్, బోనాల, కొండాపూర్, చెట్ల తిమ్మాహి పల్లి, నడిమి తండా, పొలంపల్లి, గ్రామాలలో నేడు గ్రామసభ నిర్వహించారు ,గ్రామ సభలో అర్హుల జాబితాలో పేర్లు లేని వారు మళ్ళీ దరఖాస్తులు స్వీకరణ చేస్తామని మండల స్పెషల్ ఆఫీసర్, అధికారులు ప్రకటించడంతో మళ్ళీ గ్రామ పంచాయతీ దగ్గర దాఖాస్తులు, స్వీకారంచారు, గ్రామ ప్రజలు నగరాలు పట్టణాల్లో,నివసించే వారు గ్రామాల బాట పట్టారు. వివిధ ప్రాంతాల్లో నివసించే ప్రజలు గ్రామాలకు రావడంతో గ్రామంలో ఒక్కసారిగా పండుగ వాతావరణం మొదలైంది. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జనసముద్రంగా మారాయి ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు వారికి అండగా నిలిచి శ్రద్ధతో దరఖాస్తులు పెట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్క పథకాన్ని నేరవేర్చుతూ వస్తుందని ప్రజలు అంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నూతన వివాహం జరిగిన వారికి నూతన రేషన్ కార్డులు లేకపోవడంతో దరఖాస్తులు ప్రజలు ఉత్సాహంగా అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నూతన రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులు పడ్డామని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రభుత్వ పథకాలను కూడా కోల్పోయాం అని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్క పథకాన్ని నెరవేర్చడం సంతోషదాయకం అని లబ్ధిదారులు అన్నారు. అనంతరం చేగుంట, అనంత సాగర్, పెద్ద శివనూర్, గ్రామాలలో మా పేర్లు ఎందుకు రాలేదని, ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లను పంచాయతీ సెక్రెటరీలను ప్రజలు నిలదీశారు, చేగుంట లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు గత ప్రభుత్వం ఇవ్వ లేయదు కానీ మా ప్రభుత్వం ఇస్తే మీకు ఓర్వలేక పోవడం బాధ కారం అని మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ గ్రామసభలో దరఖాస్తు జోరు

-రాయికోడు మండల కేంద్రంలో గ్రామసభ నిర్వహించిన అధికారులు మరియు తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్

మనప్రజాప్రతినిధి//రాయికోడ్:తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న 23-1-2025, నాడు రాయికోడ్ మండల కేంద్రం లో నిర్వహించబడిన గ్రామసభలో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు, ఇట్టి పథకాలకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు రాని యెడల ఈ సభలో దరఖాస్తు చేసుకోగలరని శ్రీయుత గౌరవనీయులైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు రాయికోడ్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపిటిసి తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది అలాగే మాజీ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ మాట్లాడుతూ త్వరలోనే వక్స్ బోర్డు కు సంబంధించిన భూములను మరియు గ్రామంలో అన్ని కులాలకు అనువుగా స్మశాన వాటికను కూడా మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది త్వరలోనే ఈ యొక్క పనులు కూడా వెంటనే పూర్తి చేసేలా మంత్రి గారు కూడా ఆమోదం తెలపడం జరిగిందని ఆయన గుర్తు చేశారు ఏ చిన్న సమస్య ఉన్న గ్రామానికి సంబంధించి ప్రజా సేవకు ఎల్లవేళలా పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని తెలిప్యారు ఈకార్యక్రమంలోముఖ్యఅతిథిగా సంగారెడ్డిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ న్యాయవాది అంజయ్య, వీరభద్రేశ్వర టెంపుల్ చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ గువ్వ బీమన్న,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య,రాజు గౌడ్,రాయికోడు మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ , ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీఎంసి చైర్మన్ సిద్దన్న పాటిల్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ,డీలర్ బక్కప్ప,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అనసూజా ఆంజనేయులు, పంపాడ్ రాజు, లక్ష్మయ్య, మాజీ వార్డు మెంబర్లు విట్టల్, మాదారం అంజన్న అబిబి, మంగలి మాన్యప్ప, మల్లప్ప,ఆశం గారీ మాన్యప్పా, నల్లంపల్లి సొసైటీ వైస్ చైర్మన్ ఎల్లయ్య,మండల ఆఫీసర్లు స్పెషల్ ఆపిసర్ జగదీష్, అగ్రికల్చర్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ మరియు గ్రామ ప్రజలు మరియు భారీగా హాజరైనారు



# ముత్తూట్ మినీ ఫైనాన్షియల్ బ్యాంక్ ప్రారంభం



మనప్రజాప్రతినిది//చేగుంట:మెదక్ జిల్లా చేగుంట లో కొత్తగా ముత్తూట్ మినీ ఫైనాన్షియల్ బ్యాంక్ ప్రారంభించిన రాష్ట్ర ముత్తూట్ బ్యాంక్ మేనేజర్ మదన్ రాజ్, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మా బ్యాంకు ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని, మా బ్యాంకు సేవలు మండలంలో ఉన్న ప్రజలు ఉపయోగించుకోవాలని తాను తెలిపారు, అనంతరం బ్యాంకులో జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్, రీజినల్ మేనేజర్ ముప్పల రాజు, బ్రాంచ్ మేనేజర్ శేఖర్ గౌడ్, పంచాక్షరి, సోమ సత్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు,

# అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

మనప్రజాప్రతినిధి//నారాయణఖేడ్:సంగారెడ్డి జిల్లా నగల్ గిద్ద మండలంలోని కరస్ గుత్తి గంగారాం తండా పంచాయతీ లో ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ ప్రభుత్వం అందజేస్తుందని ఎం ఈ ఓ మన్మధ కిషోర్ తెలిపారు.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సచిన్ పాటిల్ , డీలర్ సతీష్ ప్రజలకు వివరించారు.మంగళవారం నగల్ గిద్ద మండలంలోని గంగారాం తండాలో పంచాయతీ లో ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల జాబితా లో పేర్లు లేనివారు అధైర్య పడొద్దని అన్నారు. పథకాలు నిరంతర ప్రక్రియ, అర్హులు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇందిరమ్మ గ్రామ కమిటీల ద్వారా అర్హులను గుర్తించి ఉన్నతాధికారులకు పంపుతారన్నారు. ప్రభుత్వం అర్హులను సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు.అధికారుల సహకారంతో మండలం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రకాష్ గౌడ్ నాగల్ గిద్ద విద్య అధికారి మన్మధ కిషోర్ నాగలగిద్ద ఎస్సై సాయిలు ఐకెపిసిసి తుకారం ఆశ చిన్నమ్మ టెక్నికల్ అసిస్టెంట్ విట్టల్ యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సచిన్ పాటిల్, నాందేవ్ సతీష్ డీలర్ చౌహాన్ రఘునాథ్ వాలు తదితరులు పాల్గొన్నారు



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## -ప్రజా పాలన దరఖాస్తుల సేకరణలో పాల్గొన్న పాక్స్ చైర్మెన్ శ్రీకాంత్

మనప్రజాప్రతినిధి// నారాయణఖేడ్:సంగారెడ్డి జిల్లా నగల్ గిద్ద మండల కేంద్రంలోనీ రైతు వేదికలో పాక్స్ ఛైర్మెన్ శ్రీకాంత్ గురువారం నాడు ప్రజా పాలన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఎంపీడీవో మహేశ్వరరావు స్పెషల్ ఆఫీసర్ బలరాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా లాంటి కార్యక్రమాలను ప్రజల వద్దకు వెళ్లి గ్రామ సభలో దరఖాస్తులు సేకరించాలని ఆదేశాల మేరకు ఈరోజు ఈ సభ ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు ఈ గ్రామ సభలో ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే దరఖాస్తు ద్వారా తెలియజేయాలని వారు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వర్ రావు,స్పెషల్ ఆఫీసర్ బలరాం గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరియు గ్రామ పెద్దలు లబ్ధిదారులు పాల్గొన్నారు



# నోట్‌బుక్స్ పంపిణి

మనప్రజాప్రతినిధి// ప్రనారాయణ ఖేడ్:సంగారెడ్డి జిల్లా నగల్ గిద్ద మండలంలోని ఇరక్ పల్లి గ్రామంలో ఎన్ టీ టీ డేటా తిప్పరాజు ప్రసాద్ యూత్ ఫర్ సేవా సభ్యులు చంద్ర శేఖర్ ఆచార్య సహకారం తో 6 వేల విలువ గల స్కూల్ బ్యాగులను ప్రాథమికోన్నత పాఠశాల ఇరక్ పల్లి నందు విద్యార్థులకు మండల విద్యాధికారి మన్మధ కిషోర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు రంజిత్ మాట్లాడుతూ మా విన్నపాన్ని మన్నించి సహకరించినదులకు ప్రాథమిక పాఠశాల ఇరక్ పల్లి ఉపాధ్యాయలు సహకరించిన ప్రతి ఒక్కరికి, అదేవిధంగా తిప్పరాజు ప్రసాద్ యూత్ ఫర్ సేవా సభ్యులు చంద్ర శేఖర్ ఆచార్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# మల్లయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



## -బండారు మల్లయ్య చిత్రపటానికి నివాళిలు
## -కాంగ్రెస్ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి

మనప్రజాప్రతినిధి// శాలిగౌరారం:శాలిగౌరారం మండలం ఉప్పలంచ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదురి శంకర్ రెడ్డి అన్నారు.శాలిగౌరారం మండల కేంద్రంలో బండారు మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లయ్య ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.హత్య రాజకీయాలను ఖండించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చామల మహేందర్ రెడ్డి, బండ పల్లి కొమురయ్య, గూని వెంకటయ్య, నరిగే నరసింహ, బోడ అరుణ్ కుమార్, చింత ధనంజయ, తీర్పాటి మల్లయ్య, బెల్లి వీరభద్రం,ఐలయ్య, వడ్లకొండ పరమేష్,వేముల గోపీనాథ్, బొల్లికొండ గణేష్, మాదగోని అంజయ్య, తోటకూరి పరుశురాం,లోడంగి మహేష్, వేముల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వాడి వేడిగా ప్రజాపాలన గ్రామసభ

మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల :రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ వాడివే డిగా సాగింది, ప్రజా పాలన గ్రామసభలో భాగంగా,ఎంపీడీవో సత్తయ్య, లబ్ధిదారుల పేర్లు ప్రకటించగా పలువురు అభ్యర్థన వ్యక్తం చేశారు వివిధ పథకాలకు 1500, మంది దరఖాస్తు చేసుకోగా 1200, మందికి,వచ్చాయని అధికారులు తెలపడంతో మిగతా వారిని ఎందుకు తొలగించారని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు దీంతో ఇరువు వర్గాల నాయకులు,మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది, లబ్ధిదారుల పేర్లు తెలియజేయాలని పట్టుబట్టిన బిఆర్ఎస్ నాయకులు, దీంతో అధికారులను





అడ్డుకోవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాదించారు, తర్వాత పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఈ వర్గాల వారిని చదరగొట్టారు దీంతో ప్రశాంత వాతావరణ ఏర్పడింది,,స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం, మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు లిస్టులో పేర్లు రానివారు మరోసారి నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు అందరూ సంయమనంతో ఉండాలని కోరారు ఈ ప్రజా పాలన గ్రామసభలో కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు